www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 14 సెప్టెంబర్ 2025
5
చిత్తూరు

జిల్లా ఎస్పీగా తుషార్ డూడి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడిని నియమిస్తూ ఉత్తర్వులు వెలుబడ్డాయి. 2018 బ్యాచ్ ఐపిఎస్ అధికారి తుషార్ డూడి చిత్తూరు జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. గతంలో గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్, చింతపల్లి అదనపు ఎస్పీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పీ, అలాగే వైఎస్ఆర్ కడప, గుంటూరు (అర్బన్), గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు.

నూతన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

కుంకీలు.. కునుకు తీస్తున్నాయా..?

- ఒంటరి ఏనుగు స్వైరవిహారం
- ఫారెస్టు అధికారిపై దాడి
- ఆవు దూడను చంపిన ఏనుగు

ప్రజాశక్తి- పలమనేరు, రామకుప్పం

అటవీ సరిహద్దు ప్రాంతం నుండి అడవి ఏనుగులు జనావాసలపై రాకుండా, వాటిని కట్టడి చేసేందుకు గాను శిక్షణ పొందిన రామకుప్పం నానియాల ఎలిఫెంట్ క్యాంపు నుండి తీసుకువచ్చిన జయంత్, వినాయక అనే ఘజరాజులతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి తీసుకువచ్చిన మరో 4 కుంకీ ఏనుగులు సైతం పలమనేరు నియోజకవర్గంలోని మొసలి మడుగు ఎలిఫంట్ క్యాంపులో ఉన్నాయి. గత రెండు నెలలుగా వీటిని ఎలిఫెంట్ క్యాంపులో ఉంచి పోషిస్తున్నారు తప్ప జిల్లాలో అటవీ ప్రాంతాల నుంచి గ్రామాల్లోకి వస్తున్న ఏనుగులను తిరిగి అడవిలోకి పంపేలా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీని కారణం ప్రస్తుతం అడవి నుంచి బయటికి వచ్చిన ఒంటరి ఏనుగు శనివారం ఉదయం పట్టపగలు జనావాసాల్లోకి దూసుకురావటమే గాక సుకుమార్ అనే ఫారెస్టు అధికారిని తొక్కి తీవ్రంగా దాడి చేసింది. ఈ ఒంటరి ఏనుగు కుప్పం - చిత్తూరు జాతీయ రహదారిలోని గంటా ఊరు సమీపంలో టాచ్చాడుతూ కనిపించడంతో జనం హడాలిపోతున్నారు.

పలమనేరు పట్టణ శివారులో సాయిబాబా ఆలయం సమపంలో ఉన్న గంగవరం మండలంలోకి ఓ ఏనుగు వచ్చిందని గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు.

పట్టపగలు పంటలను నాశనం చేస్తున్న ఒంటి ఏనుగు, ఏనుగు దాడిలో గాయపడిన ఫారెస్టు ఆఫీసర్ సుకుమార్

ట్రాకర్స్ ఆ ఏనుగును అడవిలోకి మళ్లించే యత్నంలో ఒంటరి ఏనుగు తిరగబడింది. గ్రామస్తులపైకి దాడికి తెగబడింది. పరిగెత్తలేక కింద పడిపోయిన అటవీశాఖఅధికారిపై దాడికి దిగింది. పరిగెత్తలేక కింద పడిపోయిన ఫారెస్టు సెక్షన ఆఫీసర్ సుకుమార్‌ను తొక్కివేసింది. ఎట్టకేలకు ఏనుగును దారి మళ్లించిన గ్రామస్తులు గాయపడిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్‌ను కాపాడి పలమనేరు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనతో పలమనేరు, గంగవరం మండలాల్లోని ప్రజలతోపాటు అటవీ సమీప ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. గతంలో ఏనుగులు అటవీ సమీప ప్రాంతాల్లోని పంటపొలాలపై దాడి చేసి తిని తొక్కి నాశనం చేసేవని, పలుమార్లు పశువులు, రైతులపై కూడా దాడి చేసి చంపిన ఘటనలు చాలానే ఉన్నాయని అయితే ప్రస్తుతం ఏనుగుల పట్టపగలు కూడా జాతీయ రహదారిపైకి వచ్చి జనంపై దాడికి తెగబడుతున్నాయని ఇకనైనా అటవీశాఖతోపాటు ప్రభుత్వం ఏనుగుల దాడుల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే పంట నష్టం, ప్రాణ నష్టంతో బిక్కుబిక్కు బతుకుతున్నామని, ఏనుగులు యథేచ్ఛగా గ్రామాల్లోకి రావడంతో ఎప్పుడు ఏ వైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయోనని హడలెత్తిపోతున్నామని వాపోతున్నారు. ఇకనైనా ఏనుగులు గ్రామాల్లోకి రాకుండా కందకాలు, కరెంట్ పెన్సింగ్ పనులు పూర్తి చేయాలని, ఏనుగుల రాకుండా ట్రాకర్స్, కుంకీల సాయంతో నివారించాలని కోరుతున్నారు.

రంగంలోకి కుంకీ ఏనుగులు

- వేణుగోపాల్, సబ్ డిఎఫ్ఓ

పలమనేరులో శనివారం ఉదయం ఒక ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. ఆవు దూలను తొక్కి చంపడమే కాకుండా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుకుమార్‌ను తీవ్రంగా గాయపరిచింది. ఏనుగును కంట్రోల్ చేసి అడవుల్లోకి పంపడానికి ముసలిమడుగు ఎలిఫెంట్ హబ్‌లోగల రెండు కుంకీ ఏనుగులను చిత్తూరు హైరోడ్డు ఫారెస్ట్ సమీపంలో దింపడం జరిగింది. కచ్చితంగా ఈ రెండు కుంకీ ఏనుగులు హల్చల్ చేసిన ఒంటరి ఏనుగు ఆచూకీని పసిగట్టి, జనావాసాల్లోకి రాకుండా అడవిలోకి మళ్లించేలా చేస్తాయి.

టమాటా @ 10

- భారీగా తగ్గుతున్న ధరలు
- కూలీలకు సరిపోని ఆదాయం
- రైతులకు దక్కని గిట్టుబాటు ధర

ప్రజాశక్తి- పుంగనూరు

ఇటీవల టమాటా రైతులకు మార్కెట్ ధరలు రైతులకు కాస్త ఊరటనిచ్చాయి. దీంతో ఆశాజనకంగా ఉన్న రైతులు టమాటా సాగుపై మొగ్గుచూపారు. ధర బాగే ఉందన్న ఆశతో సాగు చేశారు. అయితే వారి ఆశలు కొన్నాళ్లకి మూన్నాళ్ళ ముచ్చట అయ్యింది. ఓవైపు కురుస్తున్న వర్షాలు, తెగుళ్లు, తగ్గుతున్న పంట విస్తీర్ణంతో టమాటా ధరలు పతనమవుతున్నాయి.

శనివారం పుంగనూరు మార్కెట్ యార్డ్‌కు 19.72 మెట్రిక్ టన్నుల టమాటా మాత్రమే వచ్చింది. మూడు నెలలపాటు శ్రమించినా రైతుకు మాత్రం నష్టాలే మిగిలాయి. ఆరుగాలం కష్టపడిన టమాటా రైతులు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. చేతికొచ్చిన పంటను కోసి అమ్మేందుకు వీలు లేకుండా పోతుంది. కూలీలను పెట్టించి కోయించినా గిట్టుబాటు ధర రావటం లేదని కనీసం కూలీలకు ఇచ్చింది కూడా ఆదాయంగా మిగిలడం లేదని మరికొంత మంది రైతులు వాపోతున్నారు. టమాటా విక్రయాలలో పెద్ద మార్కెట్‌గా పేరుపొందింది మదనపల్లె ఆతర్వాత పుంగనూరు మార్కెట్. ఈ మార్కెట్‌లో రైతులకు ప్రస్తుతం ధరలు లేక ఇబ్బంది పడుతున్నారు. గత మూడేళ్లుగా టమాటా సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు రైతులు, ధరలు ఎప్పుడు పెరరుగుతాయో ఆశగా అని ఎదురు చూస్తున్నారు. మదనపల్లె డివిజన్లో 1400 హెక్టార్లలో రైతులు టమాటా సాగు చేస్తున్నారు. ఇక పుంగనూరు మార్కెట్ నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, కోయంబత్తూరు, ఉత్తారాది రాష్ట్రాలైన ఢిల్లీ, పంజాబ్, మహారాష్ట్ర మార్కెట్లు మేలు రకం టమాటా ఎగుమతి అవుతోంది. నిత్యం 300 నుంచి 1000 టన్నుల వరకు టమాటా ఎగుమతి చేస్తారు. కాగా, ఇటీవల టమోటా కిలో రూ.80ల వరకు ధర పలికింది. అయితే సెప్టెంబర్ రెండవ వారం నుండి ధరలు తగ్గిపోతున్నాయి. నాణ్యమైన టమోట కిలో రూ.12లు ఉండగా నాణ్యతలేని రెండో రకం టమాటా రూ.10లుగా ధర ఉంది. మార్కెట్‌కు టమోటా విక్రయానికి తీసుకొచ్చిన రైతులకు కనీసం ట్రాన్స్‌పోర్ట్, కూలీ ఖర్చులకు కాదు కదా తిరుగు ప్రయాణం ఛార్జీలకు కూడా రావడం లేదని కన్నీరుపెట్టుకుంటున్నారు.

పుంగనూరు మార్కెట్ యార్డ్‌లో ఎగుమతికి టమాటాలు సిద్ధం చేస్తున్న కూలీలు

సీఎంను కలిసిన మండల నాయకులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శనివారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా టిడిపి మండల మాజీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రిక అందించి వివాహానికి ఆహ్వానించారు. అనంతరం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్ నాయకులు ప్రవీణ్, మోహన్ నాయుడు ఉన్నారు.

త్వరలో చిత్తూరులో పర్యటిస్తా..

ఉప సభాపతి కె.రఘురామ కృష్ణమ రాజు

ఉవ సభాపతికి ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ఉపసభాపతి కె.రఘురామ కృష్ణమరాజుకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. బెంగళూరు నుంచి తిరుమలకు వెళుతూ.. శనివారం సాయంత్రం చిత్తూరు శివారు ఇరువారం బైపాస్ రోడ్డు వద్ద వచ్చిన ఉపసభాపతికి భారీ గజమాల, పుష్పాలతో స్వాగతం పలికారు. ఉపసభాపతి మొదటిసారిగా చిత్తూరు వచ్చిన నేపథ్యంలో భారీగా టిడిపి శ్రేణులు తరలివచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఉపసభాపతి మాట్లాడుతూ తిరుపతిలో జరిగే మహిళా ఎమ్మెల్యేల సదస్సుకు హాజరుకావడానికి వెళుతూ ఇలా తక్కువ సమయంలో చిత్తూరుకు రావాల్సి వచ్చిందని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ఒక రోజంతా చిత్తూరులో పర్యటించే విధంగా మళ్లీ వస్తానన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చాలా మంచి పనులు చేస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అభినందించారు. మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ కె.రమేష్ నాయుడు, వెంకటేష్ యాదవ్, కాజూరు బాలాజీ, ఈశ్వర్, నరేష్ చౌదరి, నళిని తిరుకుమరన్ పాల్గొన్నారు.

రూ.5లక్షల బీమా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి- పలమనేరు: టిడిపి కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో శనివారం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మృతుడి కుటుంబానికి పార్టీ తరపున అందిన ప్రమాద బీమా రూ.5లక్షల చెక్కును అందజేశారు. బైరెడ్డిపల్లి మండలం లక్కనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.హరి జూన్ నెల 6వ తేదీ గంగవరం మండలంలోని ఆలకుప్పం నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో ప్రమాద బీమా వర్తించింది. పార్టీ తరపున అందిన రూ. 5లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. బైరెడ్డిపల్లి మండల అధ్యక్షులు కిషోర్ గౌడ, నాయకులు రఘుచంద్రగుప్త, దివాకర్ రెడ్డి, చెన్నకృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా మినీల జీవో విడుదల

అందర్నీ మెయిన్ వర్కర్‌గా చేయాలి : సిఐటియు

కుప్పంలో..

ప్రజాశక్తి- కుప్పం, శాంతిపురం: మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా చేయాలని 42 రోజులు సమ్మె పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం ఆలస్యంగానైనా జీవో ఇవ్వడం జరిగిందని ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు అన్నారు. శనివారం కుప్పంలో మినీ అంగన్వాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కేపీ.లలిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఐక్యంగా చేసిన పోరాట ఫలితంగానే మినీల జీవో సాధించడం జరిగిందని, ఇది అందరి విజయమని అన్నారు. అధికారులు తప్పిదం వలన కొంతమందికి అన్యాయం జరుగుతోందని, అలాకాకుండా అందరిని మెయిన్ వర్కర్స్‌గా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొన్ని ప్రాజెక్టుల్లో అధికారులు డబ్బులు తీసుకుని అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా చేయడం బాధాకరమన్నారు. అలాంటి క్షుణంగా పరిశీలించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఈనెల 20, 21వ తేదీల్లో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనాలు వెంటనే అమలు చేసి మెయిన్ వర్కర్‌గా చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా అందరూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టు నాయకులు ప్రమీల, సరళ, కస్తూరి, తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం ప్రాజెక్టులో మినీ అంగన్వాడీల సమావేశం శనివారం తుంసిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం అవుతున్నాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రమ్మ, శోభ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

సబ్సిడీ సరే.. ఫ్యాక్టరీల సంగతేమిటి..?

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మామిడి రైతుల పరిస్థితి అగమ్మగోచరంగా తయారైంది. చివరి మామిడి కాయ వరకు కొనుగోలు చేస్తాం. కిలో మామిడి ప్రభుత్వ సబ్సిడీ రూ.4 ఫ్యాక్టరీలు రూ.8లు చెల్లిస్తాయంటూ రాష్ట్ర ప్రభుత్వం మామిడి సీజన్‌లో జిల్లాలోని మామిడి రైతులకు హామీ ఇచ్చింది. ఎలాంటి ఆందోళన అవసరం లేదని, మామిడి రైతులను అందుకుటామంటూ ఆశ కల్పించింది. మామిడి రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించినా బిల్లుల చెల్లింపు విషయంలో జాప్యం జరిగింది. తీరా ఈనెల 20వ తేదీ ప్రభుత్వ సబ్సిడీ చెల్లింపులకు చర్యలు చేపట్టింది. అయితే ఫ్యాక్టరీలు రూ.8లు అందిస్తాయా అంటూ మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు.



చిత్తూరు జిల్లాలో ఈ సీజన్‌లో 37వేల మంది రైతుల 4 లక్షల టన్నుల తోతాపూరి మామిడిని జ్యూస్ ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మామిడి మార్కెట్‌ల ద్వారా విక్రయించారు. 1.70 వేల మెట్రిక్ టన్నులు ర్యాంపుల ద్వారా విక్రయించారు. ఒక్కొరైతు 9-10 టన్నులు సరఫరా చేస్తే ప్రభుత్వ సబ్సిడీ రూ.40 వేలు వస్తుందని అధికారులు చెబుతున్నారు. సబ్సిడీ విషయంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా జ్యూస్ ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మార్కెట్ యార్డు ద్వారా సరఫరా చేసిన రైతులందరికీ సబ్సిడీ వర్తిందని అధికారులు చెబుతున్నారు.

సబ్సిడీ సరే.. ఫ్యాక్టరీలు ఎంతిస్తాయి..

ప్రభుత్వ సబ్సిడీ నాలుగు రూపాయలు మామిడి రైతులకు ఈనెల 20 వతేదీ నుండీ రైఆఉల బ్యాంకు ఖాతాల్లో జమ అటుంచితే ఫ్యాక్టరీలు ఎంత చెల్లిస్తాయనే విషయం జిల్లా అధికారులు తేల్చలేకపోతున్నారు. ప్రభుత్వం కేజీ తోతాపూరికి రూ.8లు చెల్లించాలని చెబుతున్నా ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయక రూ. 4,5లకు మించి చెల్లించడం లేదు. దీన్ని బట్టి చూస్తే జ్యూస్ ఫ్యాక్టరీ ప్రభుత్వ ఆదేశాలను దిక్కరించడం కాదా అని మామిడి రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండీ అనేక రాయితీలు పొందిన జ్యూస్ ఫ్యాక్టరీలు ఎందుకు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయడం లేదు... ఫ్యాక్టరీల సంక్షేమం ఆదాయంతో పాటు రైతుల పరిస్థితిని కూడా పట్టించుకోవాలంటున్నారు.

15 ధర్నాకు పిలుపు

మామిడి రైతులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రూ.8లు చెల్లించాలంటూ మామిడి రైతుల సంక్షేమ సంఘం 15వ తేదీ ఛలో కలెక్టరట్‌కు పిలుపునిచ్చింది. మార్కెట్ యార్డు నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కుప్పం పర్యటనలో సిఎం చంద్రబాబు, జిల్లా కలెక్టర్ జ్యూస్‌ఫ్యాక్టరీల యజమాన్యాలతో మాట్లాడి రూ.8లు నిర్ణయిస్తే పేటు ఫిరాయించడంపై ఆంతర్యం ఏమిటని మామిడి రైతుల సంక్షేమ సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. చిత్తూరు పరిసర ప్రాంతాల నుండీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్సిడీ రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 ఇచ్చి తీరాలంటున్నారు.

బంతిపూల ధరలు పతనం

- కొనేవారు లేక తోటలోనే మగ్గుతున్న పూలు
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు

ప్రజాశక్తి- వి కోట:

గత కొంతకాలంగా భారీగా ధర పెరిగి ప్రజలకు చుక్కలు చూపించిన పూల ధరలు నేడు పతనమయ్యాయి. ధర పడిపోవడంతో బంతిపూలు సాగు చేసిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆగస్టు నెలలో ఆశాజనకంగా ఉన్న పూల ధరలను చూసి దసరాపై ఆశతో రైతులు పెద్దఎత్తున పూల పంటను సాగు చేశారు. స్థానిక పూల మార్కెట్‌లో ధరలు పతనం కావడంతో కొనుగోలుదారులు లేక రైతులు తాము తెచ్చిన పూల మూటలను మార్కెట్‌లోనే వదిలి పెట్టి ఒట్టిచేతులతో ఉసురుమంటూ కన్నీళ్ళతో ఇంటికి వెలుతున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి.

ధరలు లేక ట్రాక్టర్లలో తెచ్చి పారబోస్తున్న బంతిపూలు

జూలై, ఆగస్టు నెలల్లో పెళ్లిళ్లు, పండుగలతో పాటు ఇతర శుభకార్యాలు అధికంగా ఉండటంతో బంతిపూల 35 కేజీల బస్తా రూ.80 నుండి 100ల వరకు ధరలు పలికాయి. సెప్టెంబర్ నెల రావడంతో పక్షాలు మొదలయ్యాయంటూ కొనుగోలుదారులు మార్కెట్లో పూలు కొనుగోలు తగ్గించేశారు. ప్రస్తుతం మార్కెట్లో 35 కేజీల బస్తా పూలు రూ.30 నుండి 70ల వరకు ధరలు పలుకుతున్నాయి. ఇక రెండు, మూడో రకం పూలు కొనేవారు లేక తోటల్లోనే వదిలేయడంతో పొలాల్లోనే పూలు వాడి మగ్గిపోతున్నాయి. దసరా నాటికైనా పూల ధరలు పెరుగుతాయో లేదో అన్న అయోమయంలో రైతులు సతమతమవుతున్నారు. కుప్పం పూలమార్కెట్లో కొనుగోలు తగ్గడంతో అటువైపు వెళ్లే రైతులు కూడా వీకోట మార్కెట్‌కు వస్తున్నారు. పూలు అధికం దిగుమతి కావడం కూడా ధరలపై ప్రభావం చూపిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

సాగుచేసిన పూలను మార్కెట్లో నిల్వ ఉంచలేని పరిస్థితులలో తక్కువ ధరలకే పూలను విక్రయిస్తుంటారు. ఇదే అదునుగా కొందరు దళారులు మార్కెట్‌కు వచ్చిన రైతుల నుండి తక్కువ ధరలకు పూలను కొనుగోలు చేసి రాజమండ్రి, హైదరాబాద్, తిరుపతి, విజయవాడతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని పలు ప్రధాన నగరాలకు తరలిస్తుంటారు. అక్కడ మార్కెట్లలో పూలు అమ్ముడుపోలేదని రైతులను మోసగిస్తుండడంతో పంటలపై పెట్టిన పెట్టుబడులు, కూలీలు, రవాణా, సంచులు తదితర వ్యయాలు అంతా రైతులే భరిస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్న సంఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయి.

వీకోట మార్కెట్ కు భారీగా చేరిన బంతిపూలు

విస్తారంగా సాగు చేసిన బంతి

ఉద్యానశాఖ సమన్వయ లోపం..

రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించడంలో ఉద్యానశాఖ వారు నిర్లక్ష్యం, రైతుల మధ్య సమన్వయ లోపం, బంతిపూల సాగు విస్తీర్ణం పెరగడం కూడా ధరల పతనానికి ప్రధాన కారణంగా రైతులు భావిస్తున్నారు. గ్రామ పంచాయతీలలోని ఆర్ఎస్కేలలో ఉన్న ఉద్యానశాఖ సిబ్బందిని జిల్లా ఉద్యానశాఖ ఉన్నతాధికారులు ముందస్తు చర్యలలో భాగంగా రైతులు పండించే పంటల సాగుపై అవగాహన కల్పించాల్సి ఉంది. ఏ నెలలో పూల సాగు చేస్తే ధరలు ఆశాజనకంగా ఉంటాయో ధరలు లేని సమయాలలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

మార్కెట్లపై అధికారులు దృష్టి సారించాలి

- బాలు,రైతు, కొత్తూరు

వ్యవసాయ మార్కెట్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ మార్కెట్లకు రైతులు పండించి వ్యవసాయ మార్కెట్లకు తరలించే పూలు, వివిధ రకాల కూరగాయల ధరల నియంత్రణపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై పూల మొక్కలు ఎరువులు, పురుగుల మందులు అందజేయాలి. పండిన పంటలను మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అధికారులు దృష్టి సారించాలి.

చిత్తూరు అభివృద్ధికి సహకరించండి..

రాష్ట్ర మంత్రి దుర్గేష్‌కు కార్పొరేటర్ అశోక్ విజ్ఞప్తి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగర అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర పర్యాటక, సినీటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు చిత్తూరు కార్పొరేటర్ అశోక్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశానుసారం శనివారం తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్‌ను చిత్తూరు నగర కార్పొరేటర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు జిల్లాను అన్ని రకాల అభివృద్ధి చేయాలని వారు కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి చిత్తూరు నియోజకవర్గ అభ్యున్నతికి సహకరిస్తామని, జిల్లా కేంద్రమైన చిత్తూరును టూరిజం హబ్బుగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం అడుగు లేస్తోందన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రజాశక్తి -శాంతిపురం: కుప్పం కెసి హాస్పిటల్ ఆధ్వర్యంలో శాంతిపురం మండల పరిధిలోని పరమహంస యోగానంద స్కూల్‌లో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి ప్రాథమిక వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా నీరు శుభ్రంగా తాగడం, ఆహార పరిశుభ్రత పాటించడం, దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మేజర్ కొండరెడ్డి, డాక్టర్ నోమిక, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 23మంది ఎంపిక

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం లయన్స్ క్లబ్, పిఈఎస్ మెడికల్ కాలేజ్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వందమంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు వారికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత ఆపరేషన్లకు 23 మందిని ఎంపిక చేశారు. శిబిరానికి హాజరైన వారికి సతీష్ లక్ష్మీనారాయణ హోటల్ వారి కుటుంబ సభ్యులు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్, సభ్యులు జయరాం నాయుడు, డాక్టర్ వరదరాజులు, సతీష్, పిఈఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

17న ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఈనెల 17న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహించినట్టు సీఐ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన వివిధ కేసుల్లో ఉన్నటువంటి 13 ద్విచక్ర వాహనాలు ఈనెల 17వ తేదీ బుధవారం రోజు ఉదయం 10గంటలకు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహించనున్నారని కావున ఆసక్తి గల వారు ధరావత్తుల్ను చెల్లించి ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

మిల్క్ డెయిరీపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి- పలమనేరు: అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం సముద్రపల్లి పరాగ్ డెయిరీని సందర్శించారు. దాదాపు 100 మంది విద్యార్థులకు డెయిరీ యాజమాన్యం పాల ఉత్పత్తుల తయారీ, పాల శీతలీకరణ, మిల్క్ ప్రాడెక్ట్ తయారీ గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. శ్రీపురం సీతారామయ్య విద్యార్థిలను రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలోని 220 కేవీఏ సబ్‌స్టేషన్, 132 కెవిఏ వి. కోట సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తగా 220 కెవిఎ సబ్‌స్టేషన్, టవర్లు జాతీయ రహదారి నిర్మాణం వల్ల జరిగే మరమ్మతులు కారణంగా 14వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పలమనేర్ విద్యుత్ డీఈఈ జీవన్ కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు, నియోజకవర్గ ప్రజలు విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు.

గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నాయకుడిగా కెవి. రాఘవులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తిరుపతిలో శనివారం జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా మాలల గెజిటెడ్ ఆఫీసర్ అధికారులు సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. చిత్తూరు జిల్లా సెక్రెటరీగా సైనిక వెల్ఫేర్ అధికారి కెవి.రాఘవులుని, పూతలపట్టు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరరు జీవి.సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- వి. కోట: మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలోని సయ్యద్ అలీ పీరాన్ ఎడుకేషనల్, చారిటిబల్ ట్రస్ట్‌లో శనివారం దారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో అహ్లె సున్నత్ హజ్రత్ సయ్యద్ అలీ పీరాన్ ఖాదరీ వారి ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త 1500వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రవక్తకు సంబంధించిన వివిధ చారిత్రక వస్తువులను సందర్శకుల కోసం దర్శనార్థం ఏర్పాటు చేశారు. ట్రస్టీ ఎస్ఎంజే. జుహూరీ, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్ఎ.గౌస్, పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, కార్యనిర్వాహకులు సయ్యద్ ముజాహిద్, సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పులిచెర్లలో ఆగని గజ దాడులు

ప్రజాశక్తి- రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కల్లూరు పరిసరాలలో వరుసగా ఏనుగుల మంద దాడులు కొనసాగుతున్నాయి. గత కొద్ది నెలలుగా ఏనుగుల దాడుల వల్ల రైతుల నష్టపోవడం, పంటలు నాశనం అవడం జరుగుతున్నాయి. అడవిలో నుంచి బయలుదేరిన ఏనుగులు గుంపు శనివారం కల్లూరు సమీపంలోని పాలెం పంచాయితీ రైతులు షాజహాన్, చోటే సాహెబ్‌లకు చెందిన మామిడి, అరటి చెట్లను విరిచేసి, వరి పంటలను తొక్కి నాశనం చేశాయి.

2 నుంచి సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి- కుప్పం: సుమోటో క్యాస్ట్‌కు సంబంధించి తహశీల్దార్ లాగిన్ ఎనేబుల్ అయిందని దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి సర్టిఫికెట్లను అక్టోబర్ 2వ తేదీ నుంచి జారీ చేయడం జరుగుతుందని కుప్పం తహశీల్దార్ చిట్టిబాబు తెలిపారు. సుమోటో క్యాస్ట్‌కు వచ్చిన దరఖాస్తులను గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా గ్రామంలో విచారణ చేపట్టి ఆర్ఐ లాగిన్ ద్వారా తహశీల్దార్ లాగిన్‌కు వస్తే క్యాస్ట్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారుల ఫోన్ నెంబర్, డోర్ నెంబర్, ఆధార్, రేషన్ కార్డు సక్రమంగా లేకపోతే అలాంటి వాటిని రిజెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. సుమోటో క్యాస్ట్‌కు సంబంధించి సంబంధిత సచివాలయాల వీఆర్వోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

హిందీ భాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- శాంతిపురం: స్థానిక పరమహంస యోగానంద విద్యాలయంలో హిందీ భాషదినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమంలో విద్యార్థులు హిందీ కవుల వేషధారణలోవచ్చి నాటికలు, నాట్యాలతో దేశ అధికార భాష హిందీ గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్థీవులు హిందీ భాష గొప్పదనాన్ని, దేశ అధికార భాషగా గుర్తింపు తెచ్చుకోవడానికి గల కారణాలను వివరించారు. హిందీ ఉపాధ్యాయులు షఫీ, ఇర్ఫాన్, నాగమణి, ఉదయరాణి తదితరులు పాల్గొన్నారు.

నల్లారి సోదరుల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- పుంగనూరు: మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు పుంగనూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసురి బాలాజీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో శనివారం భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాది రమణ యాదవ్, జల్లి మనోహర్, నరేష్ రాయల్, అయూబ్ ఖాన్, వెంకటస్వామి, శ్రీనివాసులు, సిరివేలు రెడ్డి ప్రసాద్, సోమల సద్దాం, నూరుల్లా, దనుంజయ్, లోహిత్, విజయ కుమార్, నానబాల కుమార్, నరసింహులు, ఉస్మాన్, మణి, నూర్ షా, బాబా, షేబ్బీర్, ముజీబ్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: జాతీయ గాలికుంటు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వెదురుకుప్పం మండలంలోని 16000 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందుబాటులో ఉన్నాయని పశు సంవర్ధక శాఖ అధికారి రూప సుందరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ వెదురుకుప్పం పశువైద్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ఈనెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు తప్పనిసరిగా వారి పశువులకు టీకాలు వేసుకోవాలని తెలిపారు. పశువులలో గాలికుంటు వ్యాధి వలన నోటి పుండ్లు, కాలి గిట్టలలో పుండ్లు, జ్వరం వలన పాలు తగ్గడం, నీరసం వంటి వాటివి వస్తాయని ఇందుకు టీకాలు మాత్రమే రక్షణ అని తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాస్ ఆధ్వర్యంలో కార్వేటినగరంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు జైబీమ్ ఫౌండేషన్ రెసెరర్ అనిల్ కుమార్ కుమారుడు ఎం.అకీరా బీమ్ పుట్టినరోజు వేడులకలను పురస్కరించుకుని శనివారం అన్నదానం నిర్వహించారు. విశ్రాంతి ఉపాధ్యాయుడు, జైబీమ్ లీగల్ అడ్వైజర్ గుర్రప్ప మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని మతాలకు ఆదర్శవంతుడని, ఆయన రాసిన రాజ్యాంగంతో నేడు బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందన్నారు. జైబీమ్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పరందామన్, సెక్రటరీ నరేష్, సభ్యులు ప్రవీణ్ కుమార్ రాజుకుమార్, ప్రశాంత్ కిరణ్, నవీన్, విమరాజ్, వినయ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో పేదలకు భరోసా.. ఎమ్మెల్సీ



ప్రజాశక్తి- రామకుప్పం: కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎల్లప్పుడు సహాయ, సహకారాలు అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోగులకు సీఎం సహాయ నిధి, అటవీ ప్రాంతంలో ఏనుగుల దాడులతో పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ ఆరోగ్య సమస్యలతో సీఎం సహాయ నిధికి 26 మంది దరఖాస్తు చేసుకోగా రూ.23,21,362లు , ఏనుగుల పంట దాడుల్లో నష్టపోయిన రైతులకు 39 మందికి గాను రూ.3, 21,900లు చెక్కులను అందజేశామన్నారు. మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర నేత మునస్వామి, ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, సీతాపతి, కృష్ణా నాయక్, చలపతి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- వీకోట: మండల పరిధిలోని గోనుమాకుల పల్లిలో శనివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ వైద్యశిబిరంలో ప్రధానంగా ఎముకలు, ఊపిరితిత్తులు, వెన్నెముక, చెవి, ముక్కు, గొంతు, లివర్, దంత, నేత్ర, నరాలు, జనరల్, పసి పిల్లలకు సంబంధించిన వ్యాధులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. మండలంలో వైద్యశిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందని మండల అధ్యక్షులు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకువచ్చి మంచి నైపుణ్యం కలిగిన డాక్టర్లతో గ్రామాల్లో ప్రజలకు అరోగ్యం గురించి సలహాలు సూచనలు ఇచ్చి వారికి మందులు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ధీరజ్, నాయకులు విశ్వేశ్వరయ్య, ప్రెసిడెంట్ నేతాజీ, శేషారెడ్డి, వెంకటేష్, విజయ్‌కుమార్, రవి, హేమంత్ పాల్గొన్నారు.

గురజాల చెన్నకేశవుల నాయుడుకు డాక్టరేట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడుకి బెంగళూరుకు చెందిన భరత్ విర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. శనివారం బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్ పట్టాను, మెమోంటోను అందించారు. జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ రకాల సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించారు. కార్యక్రమంలో మోహన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న గురజాల చెన్నకేశవుల నాయుడు

ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా రూ.15 వేలు

2.61లక్షల మందికి లబ్ధి: ఎమ్మెల్యే మురళీ మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అవివేకపు పాలన కారణంగా ఆటో డ్రైవర్లు, కార్మికవర్గాలు తీవ్రంగా ఇబ్బంది పడ్డాయని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ విమర్శించారు. శనివారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు నాయుడు రూ.15వేల కానుకపై కూటమి ప్రభుత్వంపై, సీఎంపై కొందరు వైసిపి నేతలు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో రూ.10వేలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు డీజిల్, పెట్రోలు ధరలు పెంచి ఆటో డ్రైవర్ల జీవితాలను దెబ్బ తీశారని ఆరోపించారు. ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లాలంటే ఆటో డ్రైవర్లకు వచ్చే ఆదాయం కన్నా ఆటో మెయింటినెన్స్ ఖర్చే ఎక్కువయ్యేదన్నారు. రోడ్లలో గుంతలతో మునిగిపోయిన పరిస్థితి వల్ల ఒక్కో ఆటో డ్రైవర్ సంవత్సరానికి లక్షల్లో నష్టపోయారని అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయం నిజమైన సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. 2.61 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. వైసీపీ నాయకుల రాక్షసత్వపు మాటలు ప్రజలను మోసగించలేవని ధీమా వ్యక్తం చేశారు.

గ్రామ కమిటీలు కీలకంగా పనిచేయాలి

వైసిపి రాష్ట్ర కార్యదర్శి అనీషారెడ్డి

ప్రజాశక్తి- రొంపిచర్ల

వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే గ్రామ కమిటీలు కీలకంగా పనిచేయాలని రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి ఎం.అనిషారెడ్డి అన్నారు. రొంపిచర్ల మండలం పెద్దగొట్టిగల్లు సమీపంలోని వి.ఎం.ఆర్ కళ్యాణమండపంలో వైఎస్ఆర్సిపి సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ కమిటీల ఏర్పాటు జరిగింది. అనీషా రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గ్రామ కమిటీలకు పెత్తనం అప్పగిస్తామని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో టిడిపి దాడులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని దీనికి తోడు చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు కూడా టిడిపి నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి కమలాపురం శ్రీదేవి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, ఎంపిపి చిచిలి పురుషోత్తంరెడ్డి, జడ్పిటిసి రెడ్డిశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ, సీనియర్ నాయకులు చెంచు రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నౌషద్ ఆలీకి చిత్తూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎస్టియు ఉపాధ్యాయ యూనియన్ తరపున శనివారం చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి కృషి చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన నైపుణ్యాలను పాటించి విద్యార్థుల్ని తీర్చిదిద్దాలని తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారాన్ని పొందిన నౌషద్ అలీ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గ్రహీతలు గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, కమలాపతి, మీనాక్షి, ప్రసన్న కుమారి, ప్రసన్న లక్ష్మి, ఆనందయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు త్యాగరాజులు నాయుడు, అమర్నాథ్ రెడ్డి, వాసు, గంగాధరం, గుణశేఖరన్, బాలచంద్రారెడ్డి సీనియర్ ఉపాధ్యాయులు జార్జ్, ప్రమీల కుమారి, సుల్తాన్, సల్మా, రామకృష్ణ, బాషా, లక్ష్మీపతి, గణపతి, ఉమాపతి, విజయ్ కుమార్, 25 మంది ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువతో సత్కరించి, బహుమతులు అందించారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దారుణం: ఆర్కే రోజా

ప్రజాశక్తి- విజయపురం (నగరి): మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం పూనుకోవడం దారుణమని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. నేడు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు తహతహలాడుతున్న చంద్రబాబు తన నాలుగేళ్ల పాలనలో ఒక్క మెడికల్ కళాశాలను కూడా ఎందుకు కట్టలేదన్నారు. జగనన్న ఒకస్సారే ముఖ్యమంత్రి అయినా 15 మెడికల్ కాలేజీలకు అనుమతి తెచ్చారని, వాటిలో ఐదు మెడికల్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ తీసుకువచ్చారని పేదవారికి నాణ్యమైన వైద్యసేవలు అందించడమే పరమావధిగా పనిచేశారన్నారు. నిర్మాణంలో ఉన్న కళాశాలలను పూర్తిచేసేందుకు నిధులు కేటాయించక అనుయాయులైన ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు చంద్రబాబు ఉవ్విళ్లూరుతున్నారన్నారు. జగనన్న దీనిపై ప్రశ్నిస్తే నిజానిజాలు చెప్పక మంత్రులను రెచ్చగొట్టి జగనన్నను బూతులు తిట్టేందుకు పంపుతున్నారన్నారు. హోం మంత్రి ప్రెసెంటేషన్ చూస్తుంటే అది ఫ్రస్ట్రేషన్‌లా కనిపిస్తోందన్నారు. ఆమె చూపిన వీడియోలు చంద్రబాబు, కూటమి ప్రభుత్వం సృష్టించిన ఫేక్ వీడియోలంటూ విమర్శించారు. మంచి చేయాలన్న ఉద్దేశ్యం చంద్రబాబు, పవన్‌లకు లేదన్నారు. ఇకనైనా ప్రజలను మోసం చేసేందుకు విద్యలు ప్రదర్శిండం మాని మెడికల్ విద్య అభ్యసించే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించాలన్నారు. మెడికల కళాశాలల ప్రైవేటీకణను మానుకోవాలని లేకుంటే ప్రజలతో విద్యార్థులతో కలిసి న్యాయపోరాటం చేస్తామన్నారు.

DOCUMENT LOST

I,V. RADHA KRISHNA MURTHY S/o Valluru Venkata Subbaiah, Resident of D.No.2-1251/3, B.V.Reddy Colony, Kongareddy Palli, Chittoor Town and District, AP hereby inform that **Orignial Deed of Rectification Dt. 31.05.2022 vide Doc. No.1655/ 2022(SRO,Chittoor)** has been lost by me while I was traveling from Chittoor to Tirupati. I am unable to trace it and it is lost beyond recovery. Hence If any body found the said document please handover to me at address or inform me to below mentioned mobile number.
Contact No : 9985761862

క్రైం న్యూస్

వైద్యులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

దాడిని నిరశిస్తూ అందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: శనివారం ఉదయం 12 గంటల సమయంలో అత్యవసర చికిత్స విభాగంలో మెగిలేశ్వర్ తన చేతికి గాయకావడంతో చికిత్స కోసం వచ్చాడు. అతడితో పాటు స్నేహితులు షరీఫ్, లోకేష్, యశ్వంత్, వినేష్, సందీప్‌లు మెగిలేశ్వర్‌కు త్వరగా వైద్యం అందించాలంటూ అత్యవసర విభాగంలోని వైద్యులపై దురుసుగా ప్రవర్తిచారు. చికిత్స సమయంలో విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ రక్షిత్, డాక్టర్ సరన్, డాక్టర్ యోగేష్‌లతో వాగ్వాదం చోటుచేసుకోగా, నిందితులు వైద్యులపై అసభ్య పదజాలంతో దూషణలు చేస్తూ, తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి వస్తుందని బెదిరించి మొగిలేశ్వర్ డాక్టర్ రక్షిత్‌పై శారీరక దాడి చేసి చేతులతో కొట్టి గాయపర్చారు. ఈ మేరకు వైద్యుల తమపై దాడి చేశారంటూ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆరుగురు తమపై దాడి చేశారంటూ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ఆసుపత్రిలోని అత్యవసర గది వద్ద జరిగిన దాడి సంఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసిన చిత్తూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య తెలిపారు. ఈ కేసులో ఒకర్ని అదుపులోకి తీసుకోని కేసు విచారిస్తున్నట్లు తెలిపారు.

29 మందికి జరిమానా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: శుక్రవారం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ 29 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ ఉమాదేవి వాహనదారులకు 29 మందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం రూ.2,90,000లు జరిమానా విధించారు.

దేవాలయాల్లో నగదు చోరీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం కడపనత్తం గ్రామంలో వెలసిన అలివేలు మంగమ్మ పద్మావతి సమేత నల్లగుండ్రాయి స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. దేవాలయంలోని హుండీని పగలగొట్టి 2 లక్షల విలువ చేసే నగదు, బంగారు తాళిబొట్లు, వెండి దీపాలు దోచుకుని వెళ్లినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా క్లూస్‌టీమ్ వారు వచ్చి ఫింగర్ ప్రింట్స్‌ను సేకరించారు. గ్రామ సమీపంలోని వెంగమార్లపల్లి గ్రామంలోని గుడిలో కూడా దొంగతనం జరిగినట్లు గ్రామస్తులు తెలియజేశారు. గుళ్ళల్లో జరుగుతున్న దొంగతనాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి దొంగలను పట్టుకోవాలని గ్రామస్తులు కోరారు. క్లూస్ టీం ఇన్స్పెక్టర్ ఆర్ఎస్ సతీష్ కుమార్ తమ బృందంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

లోక్ అదాలత్‌లో 73 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి- విజయపురం (నగరి): స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం న్విహించిన లోక్ అదాలత్‌లో 73 కేసులు పరిష్కారం కాగా రూ.22,79,210 సెటిల్‌మెంట్ జరిగింది. నగరి ఇన్‌చార్జి జడ్జి సి.జానకి సమక్షంలో నిర్వహించిన ఈ లోక్ అదాలత్‌లో సీటీ కేసులు 2. సీసీ ఐపీసీ, సీసీ ఎక్సైజ్, ఎస్‌టీసీ కేసులు 16, బ్యాంకు కేసులు 13, ఎస్‌టీసీ కేసులు 73 పరిష్కరించారు. సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

దళిత రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: దళితులపై దాడులు అరికట్టాలని, సామాజికంగా ఆర్థికంగా దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల 24వ తేదీన విజయవాడ నగరం గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద నిర్వహింపతలపెట్టిన దళిత రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయంలో బీఎస్పీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రెండు అగ్రకులాల వారు దళితులకు వ్యతిరేకంగా అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా దళితుల అభివృద్ధి జరగకపోగా దళితులపై దాడులు ఎక్కువవుతున్నాయని ఆరోపించారు. జిల్లా బీఎస్పీ అధ్యక్షులు పి.సురేంద్రబాబు, నియోజకవర్గం ఇంచార్జ్, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR
O.S.No. 263 of 2018

Between
M.Varunakumari ... Plaintiff.
And
M.Madhusudhan Redddy and another ... Defendant.

SUIT SUMMONS TO THE DEFENDANT No.2

To
D2 B.Raju@ B.Nagaraju, S/o Sankaraiah, Hindu, aged about 52 years, Business, residing at D.No.2-604, Sambasivareddy Complex, Kongareddypalle main road, Chittoor town and district

Whereas the above named plaintiff has filed the above suit for recovery of money on the file of above named Court against you and the same is pending before the above named Court for your appearance on **23-09-2025**. This is to inform you if you have got any objection you may appear before the above named Court at **10-30A.M., on 23-09-2025** either in person or through an advocate and file your objections. If you fail do so, the matter will be decided expartee.

Sri. K.SURESH, B.A., B.L.,
Advocate, 10-115,
Gandhi Road Ext., CHITTOOR.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE, (JUNIOR DIVISION), CHITTOOR
O.S.No.472 of 2022

K.Venugopal ....Plaintiff
And:
M.Purushotham (died) by LRS ...Defendants

NOTICE TO THE DEFENDANT NO.2

To
P.Rajeswari, W/o M.Purushotham, residing at D.No.41-1617, Y.S.R. Colony, Iruvaram Post, Chittoor Town and District
Madam,

Please take notice that the above suit filed by the plaintiff for recovery of suit amount of Rs.4,27,158/- with future interest and costs basing on the promissory note dated 18.05.2019 executed by your deceased husband M.Purushotham in favour of plaintiff, and said case stands posted to **15.10.2025** for your appearance.

If you fail to appear either in person or through an advocate on **15.10.2025 at 10:30 A.M** before the Principal Civil Judge(Junior Division),Chittoor,the matter will be decided in your absence.

Sd/-**T.BALAJI**,
Advocate for Plaintiff